# ముగిసిన నామినేషన్ల పర్వం..

**చివరి రోజున పదిహేను నామినేషన్లు**

**మొత్తం 19 మంది అభ్యర్థులు 39 సెంట్లు దాఖలు**



నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి మేఘా రెడ్డి



నామినేషన్ బీజేపీ అభ్యర్థి.అనుజ్ఞ రెడ్డి



స్వతంత్ర అభ్యర్థిగా డి.నారాయణ

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 10,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసే గడువు మధ్యాహ్నం 3:00 గంటలతో ముగిసింది.ఈ సారి 19 మంది అభ్యర్థులు 39 నామినేషన్లు దాఖలు చేశారు.శుక్రవారం చివరి రోజు పదిహేను నామినేషన్లుదాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు తెలిపారు.వనపర్తి నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి.నిరంజన్ రెడ్డి 04, కాంగ్రెస్ నుంచి తూడి మేఘా రెడ్డి 03,బీజేపీ నుంచి అనుజ్ఞ రెడ్డి ఒక నామినేషన్ సెట్,బిఎస్ పి చెన్న రాములు 04,డిఎస్ పిబంకల ఎల్లయ్య 03,స్వతంత్ర అభ్యర్థిగా వెంకట రమణ 03,పూరి సురేష్ శెట్టి 02,ఇతర వ్యక్తులతో కలిపి 19 మంది అభ్యర్థులు 39 నామినేషన్ సెట్లు వేశారు.

# జడ్చర్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం..

**కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్లపల్లి సుధాకర్‌గౌడ్**

**సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో 200ల మంది నామినేషన్‌కు తరలినట్లు వెల్లడి**

**బాలానగర్,నవంబరు 10 ప్రభాతవార్త :** త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జడ్చర్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని నేరళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటెమోని సుధాకర్‌గౌడ్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా తన ఆధ్వర్యంలో గ్రామం నుంచి సుమారు 200లమంది వరకు జడ్చర్ల పట్టణానికితలివెళ్లడం జరిగిందని తెలిపారు.



నామినేషన్‌కు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సంపూర్ణంగా కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ప్రకటిస్తు న్నారని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలే గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని పేర్కొన్నారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తీన్మార్ మల్లన్న హాజరయ్యారని తెలిపారు.

# ఎన్నికల పోలీస్ పరిశీలకులు అబ్జార్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి నవంబర్ 10 ప్రభాతవార్త:** ఎన్నికల పోలీస్ పరిశీలకులు అబ్జార్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ వల్లూరుక్రాంతి,ఐఎఎస్ జిల్లాఎస్పీ రితిరాజ్ ఐపిఎస్ పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని శుక్రవారం జిల్లాకు చేరుకున్న ఎన్నికల పోలీసు పరిశీలకులు అబ్జార్వర్ అనుపం శర్మ ఐపీఎస్ డిఐజి హిమాచల్ ప్రదేశ్‌ని ఉదయం ఎర్రవల్లి బెటాలియన్ గెస్టుహౌస్‌నందు పూల మొక్కను అందజేసి జిల్లాకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికలు నిర్వ హించడానికి తీసుకుంటున్న ముందస్తు చర్యలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, జిల్లా భౌగోళిక పరిస్థితులు, రాష్ట్ర సరిహ ద్దులలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు, భద్రతా పరంగా తీసుకుంటున్న అంశాలపై చర్చించారు. ఇప్పటివరకు జిల్లా నందు పట్టుబడిన అక్రమ సరుకు డబ్బు, మద్యం, ఎన్నికల సమయంలో కేంద్రబలగాల వినియోగింపు సమస్యాత్మక ప్రాంతాలు , పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై చర్చించారు.



## బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి

**గద్వాల ప్రతినిధి నవంబర్ 10 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్‌లో రిటర్నింగ్ అధికారికి బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నామినేషన్ దాఖలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ బిఎస్ కేశవ్, న్యాయవాది మనోహర్, గట్టు మండల సర్పంచులు, సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, మైనార్టీ నాయకులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# విలక్షణం ఇక్కడి ఓటర్ల తీర్పు..!

**ఏ నేతకు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వలేదు**

**నియోజకవర్గంలో పదహారుసార్లు ఎన్నికలు**

**ఏకగ్రీవం ఒకేసారి 1957 లో పద్మానాభరెడ్డి ఎన్నిక**

**హ్యాట్రిక్ అవకాశం ఇవ్వని ఓటర్లు**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 10,ప్రభాతవార్త :** విలక్షణమైన తీర్పుకు వనపర్తి నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రత్యేకం.ఎక్కువసార్లు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన పార్టీకి ఇక్కడి ఓటర్లు వ్యతిరేకంగా తీర్పునిచ్చారు.ఇప్పటి వరకు నియోజకవర్గంలో మొత్తం పదహారు సార్లు ఎన్నికలు నిర్వహిస్తే.మొదటి ఎమ్మెల్యే సురవరం ప్రతాప్‌రెడ్డి నుంచి 2018 లో భారీ మెజార్టీతో గెలుపొందిన ప్రస్తుత వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వరకు అందరూ ఉన్నవిద్యావంతులు కావటం విశేషం,నిజాం నవాబు సామంతరాజుగా వనపర్తి సంస్థానాన్ని పాలించిన చివరి రాజు రాజా రామేశ్వర్‌రావు సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో చర్చలు తెలంగాణలో సైనిక చర్యకు ముందే వనపర్తి సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేశారు.రాజారామేశ్వర్ రావు కాంగ్రెస్,దేశ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించటంతో దేశంలో నిర్వహించిన తొలి అసెంబ్లీ ఎన్నికలు వనపర్తి నియోజకవర్గంలో 1952 లోనే నిర్వహించారు.

**తొలి ఎన్నికల్లో..48 శాతం పోలింగ్**

వనపర్తి నియోజకవర్గంలో నిర్వహించిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే.. 48శాతం ఓట్లువేసి వనపర్తి ప్రాంత ఓటర్లు చైతన్యవంతులుగా నిరూపించుకోవటం గమనార్హం,తొలి ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 55140 మంది ఓటర్లు ఉండగా..26,627 మంది ఓటర్లు తొలిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**హ్యాట్రిక్ అవకాశం ఎవ్వరికీ ఇవ్వని ఓటర్లు**

వనపర్తి నియోజకవర్గం 1952 నుంచి ఉన్నా..2007 లో నియోజకవర్గాల పునర్విభజన సమయంలో కొన్ని మండలాల మార్పులు చేశారు.తొన్ని ఎన్నికల నుంచి 2018 వరకు పదహారు సార్లు ఎన్నికలు నిర్వహిస్తే..ఇప్పటి వరకు ఏ నేతకూ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా అవకాశం ఇక్కడి ఓటర్లు ఇవ్వలేదు.

**మొదటి ఎమ్మెల్యే నెలల వ్యవధిలోనే రాజీనామా:**



1952లో నిర్వహించిన తొలి ఎన్నికల్లో సురవరం ప్రతాపరెడ్డి ఎన్నిక య్యారు.అసెంబ్లీలో చోటు చేసుకున్న చిన్నపాటి చర్చ కారణంగా కొన్ని నెలల వ్యవధిలోనే ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు.అదే సంవత్సరంలో ఉప ఎన్నిక నిర్వహించారు.

**ఉప ఎన్నికల్లో ఎం.రాంరెడ్డి గెలుపు:**

1952లో నిర్వహించిన ఉపఎన్నికలో కందూరు రాంరెడ్డి ప్రజా సోషిలిస్టు పార్టీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అభ్యర్థి జయరాములుపై విజయం సాధించారు.ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా పని చేశారు.

**వనపర్తిచరిత్రలో ఏకగ్రీవఎమ్మెల్యేగా రికార్డుసాధించిన పద్మనాభరెడ్డి:**



నియోజకవర్గ చరిత్రలో ఇప్పటి వరకు 16 సార్లు ఎన్నికలు నిర్వహిస్తే. ఒకేఒక్కసారి ఏకగ్రీవమైంది. కొత్తకోట మండలం సంకిరెడ్డి పల్లి గ్రామా నికి చెందిన పద్మనాభరెడ్డి 1957 లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందుకు కారణం మరో ముగ్గురు నామినేషన్లు స్క్రుటినీలో చెల్లనివిగా నిర్ధారించటంతో పద్మానాభరెడ్డి ఎన్నిక ఏకగ్రీవమేంది.

**పదేళ్లపాటు రాజవంశీములు కుముదినిదేవి ఎమ్మెల్యేగా సేవలు:**



వనపర్తి రాజవంశీయులు కోడలు,వరంగల్ సంస్థారంలో పుట్టి పెరిగన రాణి కుముదినిదేవి,చివరరాజు రాజా రామేశ్వర్‌రావు చిన్నమ్మ 1961, 1967వరస అసెంబ్లీఎన్నికల్లో గెలుపొంది పదేళ్లపాటుని యోజకవర్గం ఎమ్మెల్యేగా సేవలందించారు. అనంతరం ఆమె హైద్రాబాద్ తొలి మేయర్‌గా పని చేసేందుకు అవకాశంరావటంతో హైద్రాబాద్‌కు వెళ్లిపోయారు. తర్వాత వనపర్తి ఎమ్మెల్యే పదవి కోసం పోటీ చేయలేదు.

**ఒక్కసారికే పరిమితమైన అయ్యప్ప:**



1972 లో కొత్తకోట పట్టణానికి చెందిన పొగాకు అయ్యప్ప కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ దిక్కించుకుని పోటీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు.ప్రముశ్రీ వైద్యుడు డాక్టర్ ఎ.బాలకిష్టయ్య ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తే..ఆయనపై స్వల్ప మెజార్టీతో గెలుపొంది ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేశారు. తర్వాత ఎక్కడా పోటీ చేయలేదు.

**నాలుగుసార్లు ఎమ్మెల్యేగా డాక్టర్ జి.చిన్నారెడ్డి:**



1985లో యూత్ కాంగ్రెస్ కోటాలో టికెట్ దక్కించుకుని వనపర్తినియోజకవర్గం నుంచి ప్రత్యేక్ష ఎన్నికల్లోకిదిగిన మాజీమంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డి వరుసగా 2018 వరకు ఎనిమిదిసార్లు పోటీ చేసి 1989,1999,2004,2014ఎన్నికల్లో గెలుపొందారు.2009లో రాష్ట్రగ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మంత్రి వర్గంలో పని చేశారు.

**రావులను రెండుసార్లు అవకాశం:**



1994లో మొదటిసారి టీడీపీ నుంచి పోటీ చేసి సిట్టింగ్ చిన్నారెడ్డిపై గెలుపొందారు. 1999లో రెండవసారి పోటీ చేసి చిన్నారెడ్డిపై ఓటమి పాలయ్యారు.2018లో కాంగ్రెస్,టీడీపీలో టికెట్ రాలేదు.ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు.

**మొదటిసారి గెలిచి మంత్రి హెూదాదక్కించుకున్న నిరంజన్‌రెడ్డి:**



2014లో వనపర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ప్రస్తుతం వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఓటమి పాలయ్యారు. 2018 ఎన్నికల్లో రెండవసారి పోటీచేసి నియోజకవర్గం చరిత్రలో మునుపెన్నడూ ఎవ్వరూ సాధించలేనంత 51, 685 ఓట్ల మెజార్టీతో గెలు పొందారు.ఎమ్మెల్యేగా నిరంజన్‌రెడ్డిని మీరు గెలిపించండి.అంతకంటే పెద్దస్థాయిలో నేను కూర్చొబెడతానని ఎన్నికల ప్రసంగంలో వనపర్తి ప్రజలకు సీఎం ఇచ్చిన వాగ్దానం మేరకు మంత్రి వర్గంలో స్థానం కల్పించి అత్యంత కీలకమైన వ్యవసాయ శాఖ మంత్రిగా చేశారు. 2023 లో మూడవసారి వనపర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు.

**ప్రభావం చూపించే అంశాలు.**

నియోజకవర్గంలో అత్యధిక కుటుంబాలు వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నాయి.తెలంగాణ రాష్ట్ర ఏర్పటు తర్వాత నియోజకవర్గంలోని ఖిల్లాఘనపురం, పెద్దమందడి,గోపాల్‌పేట, రేవల్లి,వనపర్తి మండలాల్లోని అత్యధిక ప్రాంతాలకు సాగునీటి లభ్యత చేకూరడం గత ఎన్నికల్లో అధికార పార్టీ గెలుపునకు ప్రధాన కరణమైంది.ఈ సారి ఎన్నికల్లోనూ ప్రభావం ఉంటుందని చెప్పవచ్చు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో నాలుగు దశాబ్దల రోడ్ల విస్తరణ కల ఈ సారి ఎన్నికల సమయానికి సాకారమైంది.నియోజకవర్గంలో మొత్తం ఓటర్లలో 34.41 శాతం 91,419 మంది జిల్లా కేంద్రంలోనే ఉన్నారు.2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో రోడ్ల విస్తరణ ప్రభావం ఉంటుందని మేధావి వర్గం చర్చించుకుంటోంది.

**వలసల ప్రాంతానికే వలసలు.**

నియోజకవ్గరంలో సాగునీటి లభ్యతతో వలసలు పూర్తిగా తగ్గిపోయాయి.ఇక్కడ వరి నాటేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వలసలు రావడం గమనార్హం,మునుపు పూరిగుడిసెలతో దర్శనమిచ్చే పల్లెసీమలు నేడు ఆర్‌సీసీ ఇళ్లతో దర్శనమిస్తున్నాయి.ఈ మార్పును అధికార పార్టీ తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తోంది.

# చేరికల జోరు.. ప్రతిపక్షాలు బేజారు..



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 10 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గంలో ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా టిఆర్ఎస్ దూసుకుపోతున్నది. జడ్చర్ల మండలంలోని గ్రామానికి చెందిన 50 మంది గ్రామస్థులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు.జడ్చర్ల నియోజకవర్గంతో పాటు పోలేపల్లి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎంతో కృషిచేశారని పార్టీలో చేరిన నూతన సభ్యులు తెలిపారు.

**వాడియాలలో కాంగ్రెస్‌కు ఝలక్..**

మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఝలక్ తగిలింది. వాడియాల గ్రామం నుంచి కాంగ్రెస్ కీలక నేతలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వాడియాల గ్రామానికి చెందిన గడ్డల రూపస్, ఎర్రగుంట ఆనంద్, వడ్లరాజు, అనేగాళ్ల సిరియాల, శ్రీకాంత్‌తోపాటు 20 మంది గులాబీ కండువా కప్పుకుని కారెక్కారు.

**గులాబీ పార్టీలోకి నిరంతర వలసలు**

**కండువా కప్పి ఆహ్వానించిన జడ్చర్ల బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి**

**50 మంది బిజెపి యువకులు...**

జడ్చర్ల మున్సిపాలిటీకి చెందిన బిజెపి యువ కార్యకర్తలు 50మందికి పైగా బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గ్రామాల్లో ప్రజలతో చర్చించాలని సూచించారు. మరోసారి అధికారంలోకి వచ్చాక పెన్షన్‌ను విడతల వారిగా రూపాయలు ఐదువేలకు పెంచుతున్నామని, రైతుబంధు కూడా ఏడాదికి ఎకరాకు రూ. 16 వేలు చేస్తామన్నారు. రూపాయలు 15 లక్షలతో కెసిఆర్ భీమా పథకాన్ని తీసుకొచ్చామన్నారు. మంచి చేసే ప్రభుత్వానికి సహకారం అందించాలని కారుగుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన బిజెపి యువ కార్యకర్తలు

# ధర్మానికి అధర్మానికి జరుగుతున్న ఎన్నికలు..

**ప్రజలే ఆలోచించి తీర్పునివ్వాలి**

**నామినేషన్ సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 10 ప్రభాత వార్త :** ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న ఎన్నికలు ఇవి. నమ్మించి మోసం చేయడమే వారి పని, ఆ బాధ ఎలా ఉంటుందో భరించిన వాడికి తెలుస్తుందని, ఇక భయం గుప్పిట్లో బ్రతకాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ మొత్తం మీకు సంపూర్ణంగా మద్దతుగా నిలుస్తుందని నేను హామీ ఇస్తున్నానని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి నామినేషన్ పత్రాలను దాఖలు చేసేందుకు వారి ఇంటినుంచి బయలుదేరారు. అశేష ప్రజానీకం తరలిరాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వెంట నడవగా, రోడ్డు పొడవునా యువత బైక్‌లతో ర్యాలీ చేయగా, ప్రచార రథంపై నుంచి పట్టణ ప్రజలకు చిరుదరహాసంతో అభివాదం చేస్తూ, తెలంగాణ చౌరస్తా వద్దకు చేరుకున్నారు. అనంతరం తెలంగాణ చౌరస్తా వద్ద అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. విజయ శంఖారావం పూరించారు. ఇన్నాళ్లు పాలమూరు ప్రజలు భయం గుప్పిట్లో బ్రతికింది ఇకచాలు. చీకట్లో ఇన్నాళ్లు మగ్గిపోతున్న మీ బ్రతుకులలో వెలుగు నింపాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే



పసంగిస్తున్న ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి

నేను నా అక్క, చెల్లెళ్లను, అన్న తమ్ముళ్లను, యువతను అడుగుతున్న కాంగ్రెస్ పార్టీకి మీరందరూ సహకరించి ఓటు వేయండి. ఆత్మగౌరవ నినాదంతో తెచ్చుకున్న తెలంగాణ నేడు ఆత్మ వంచనకు గురవుతుంది. ఎన్నో సంవత్సరాలు ఉద్యమాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ ఇందుకోసమేనా అని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగాలు లేవు, ఉపాధి అవకాశాలు లేవు, అభివృద్ధి లేదు మరి దేనికోసం తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం అని ఆయన ప్రశ్నించారు. మార్పుకోసం, మనబిడ్డల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీని మనం తప్పకుండా కాపాడుకొని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికంగా మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. బిసి సంక్షేమ అంటూ విద్యకు దూరం చేయాలని జిమ్మిక్కులు చేస్తూ 3 వేల పాఠశాలలను మూసివేసిన ఘనతే బిఆర్ఎస్ పార్టీ నాయకులదని ఆరోపించారు. ఇప్పుడు మరో



ర్యాలీకి తరలివచ్చిన అశేష జనం

సారి మన మహబూబ్‌నగర్ కోసం ఒక్కటై కదిలి రండి మహబూబ్‌నగర్‌కి విముక్తి కోసం మీ ఓటు ద్వారా మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కండి అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధానకార్యదర్శి సంజీవ్‌ముదిరాజ్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ మహిళా అధ్యక్షురాలు బెక్కరిఅనిత, మహబూబ్‌నగర్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాధా అమర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్‌పి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం. సురెందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్ అధ్యక్షుడు సాయి బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి వైపే బీఆర్ఎస్ అడుగు...

**- నామినేషన్‌కు భారీగా తరలివచ్చిన గులాభి సైన్యం**

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు**

**అచ్చంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త:** రాష్ట్ర నలుమూలలను అభివృద్ధి పరిచి ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పాటు పడుతున్నది బీఆర్ఎస్ పార్టీయేనని అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు పేర్కొన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్‌ను దాఖలు చేశారు. నామినేషన్ వేసేందుకు అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున గులాభి శ్రేణులు, నాయకులు తరలివచ్చారు. అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం నుంచి భారీ ర్యాలీతో కదలి వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు మాట్లాడుతూ అచ్చంపేటలో అందరి చూపు అభివృద్ధి నాయకుడి వైపు ఉందన్నారు. అచ్చంపేట ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, పోలింగ్ తేదీకై ఓటర్లందరు ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధి, సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. గురువారం అచ్చంపేటలో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో అన్ని మేమే చేశామని గొప్పలు చెప్పుకుంటూ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి ఏమి చేయకుండా దోచుకొని తిన్నారని విమర్శించారు. వైద్యం పేరు చెప్పి కోట్ల రూ॥లు దోచుకొని తిన్నది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఓట్ల కోసమే రాజకీయాలు చేస్తూ ఎన్నికల తర్వాత ఆసుపత్రి పేరుతో పేద ప్రజల కడుపులు కోస్తూ పైసలు దండుకుంటున్నారని, అలాంటి వారిని రాజకీయ పరంగా పాతరేయాలన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అచ్చంపేట ప్రాంతాన్ని అభివృద్ధి చేసే వారికి సహకరించాలని, అడ్డుకోవాలని చూస్తే ఆగమైపోతారన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న గువ్వల బాలరాజు, ఆయన సతీమణి గువ్వల అమల



నామినేషన్‌కు భారీగా తరలివచ్చిన గులాభి శ్రేణులు

# నాగర్‌కర్నూల్ మళ్లీ మనదే...

**- హ్యాట్రిక్‌తో విజయాన్ని నమోదు చేస్తా.**

**- ఉమామహేశ్వరుడి ఆశీస్సులతో**

**నామినేషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి**



నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల బైక్ ర్యాలీ



సమావేశంలో మాట్లాడుతున్న మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 10 ప్రభాత వార్త:** జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని, నాగర్‌కర్నూల్ గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని, నాగర్‌కర్నూల్ మళ్లీ మనదేనని, నాగర్‌కర్నూల్ అభివృద్ధి మనదేనని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డికి బీఆర్ఎస్ పార్టీతో కూడిన భీఫాం నామినేషన్‌ను మర్రి జనార్ధన్‌రెడ్డి తన మద్దతుదారులతో కలిసి అందించారు. అంతకు ముందు అచ్చంపేట ఉమా మహేశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హ్యాట్రిక్ విజయాన్ని సాధించేందుకు దీవెనలు అందించాలని, భీఫాంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కుతో ముచ్చటగా మూడోసారి నాగర్‌కర్నూల్ గడ్డపై గులాభి జెండాను ఎగురవేసేందుకు నాగర్‌కర్నూల్ ప్రాంత ప్రజలు ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడుతూ ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన నమ్మే పరిస్థితిలో ఈ ప్రాంత ప్రజలు లేరని, 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో నాగర్‌కర్నూల్‌కు ఒరగబెట్టిందేమి లేదని, 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నాగర్‌కర్నూల్‌లో జీవిస్తున్న ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలతో ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. రైతుబంధు, రైతుభీమా, దళితబంధు, బీసీ బంధులాంటి ఎన్నో పథకాలతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో మెలుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చేందుకు ముందుకు సాగిస్తామన్నారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామీగా నిలిపేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిపే విధంగా ప్రవేశ పెట్టి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడుతున్న ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ ఆయన కొనియాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధే మూడోసారి అధికారంలోకి తీసుకొచ్చేందుకు దోహద పడుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగం జనార్ధన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బైకాని శ్రీనివాస్‌యాదవ్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీటీడీ సలహాదారు కమిటీ సభ్యులుగా అనూప్ చక్రవర్తి...



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 10, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం స్థానిక సలహాదారు కమిటీ సభ్యులుగా వనపర్తికి చెందిన అనూప్ చక్రవర్తి నియమితులయ్యారు. పలు స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి బాధ్యతలు నిర్వర్తిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న అనూప్ చక్రవర్తి గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాదులో నివాసముంటున్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్, కరీంనగర్ ప్రాంతాల నుంచి శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానాల సలహాదారు కమిటీ సభ్యులుగా ప్రాతినిధ్యం వహించేలా చక్రవర్తిని టిటిడి బోర్డు తరపున నియమించారు. సలహాదారు కమిటీ సభ్యులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా అనూష్ చక్రవర్తి సంతోషం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టబోయే ప్రతి కార్యక్రమంలో తాను భాగస్వామ్యం వహించి అవసరమైన సూచనలు సలహాలు అందిస్తానని స్వామివారి సేవకు పాత్రుడిగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కాగా వనపర్తికి చెందిన అనూప్ టీటీడీ సలహాదారు కమిటీ సభ్యులుగా నియమితులుగా అవ్వడం పట్ల వనపర్తికి చెందిన పలువురు ప్రముఖులు ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన డా.అనురాధ



**ఉప్పునుంతల, నవంబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ పంచాయతీ పరిధిలోని గట్టుకాడిపల్లికి చెందిన చల్లా కృష్ణారెడ్డి, ఉప్పునుంతలకు చెందిన వార్డు మెంబర్ బర్ల భాస్కర్ తండ్రి, దేవదారికుంట తండాకు చెందిన ఎస్టీసెల్ నాయకుడు రాందాసు తల్లి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సిబిఎం ట్రస్టు ఛైర్‌పర్సన్ డా. చిక్కుడు అనురాధ మృతదేహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సిబిఎం ట్రస్టు ఛైర్‌పర్సన్ డా.చిక్కుడు అనురాధ, ఎంపిపి అరుణ నరసింహారెడ్డి, సర్పంచ్ సరితానంతరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తిప్పర్తి జగన్మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

## ఖిల్లా లో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



**ఖిల్లా ఘనాపురం, నవంబర్ 10, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణములో శుక్రవారం నాయి బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షుడు బెన్నూరు ఆశన్న ఆధ్వర్యంలో ధన్వంతరి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆశన్న మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులంలో పుట్టి దేశానికి మొట్ట మొదటగా వైద్య సేవలు అందించిన వ్యక్తి ధన్వంతరి కావడం నాయి బ్రాహ్మణులకు గర్వ కారణం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖలలో ఉన్న కమిటీలలో ఒక మెంబర్ గా నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కమ్మరి గోపి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శివ శంకర్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు ఆంజనేయులు, ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, హరి ప్రసాద్ బాలు రవి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్మాంటూ బ్యాంకు సేవలు విస్తరించాలి..

**ప్రారంభోత్సవంలో సర్పంచ్ బి.కృష్ణ**



**కోయిల్‌కొండ, నవంబరు 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గల స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ బి.కృష్ణ ఆగ్మాంటూ నూతన బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నెలకొల్పబడిన ఆగ్మాంటూ బ్యాంకుసేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు. బ్యాంకు సిబ్బంది వారు వినియోగదారులకు మంచి సేవలు అందించాలన్నారు. బ్యాంకు దినదినాభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు వెంకటేష్‌చారి, శివరాం ప్రసాద్, తిరుపతయ్య, రాజారాములుగౌడ్, బొట్టుబాలు, రమేష్ పాల్గొన్నారు.

## ఎలాంటి ఆధారాలు లేని నగదు సీజ్ ..



**వీపనగండ్ల, నవంబర్ 11, ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని గోవర్ధనగిరి దగ్గర ఎన్నికల తనిఖీ కోసం ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ దగ్గర ఎఫ్.ఎస్.టి ఇంచార్జ్ మహమ్మద్ ఇంతియాజ్ బాబా ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించగా మదనాపురం మండలం అజ్జకోల్ గ్రామానికి చెందిన బి రాజు తండ్రి బి రాములు అనే వ్యక్తి దగ్గర తనికి చెయ్యగా 73,500 రూపాయలు లభించాయని వీటికి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్థానిక మండల ఎస్సై రవి ప్రకాష్ కు అప్పగించారు. తరువాత ఎస్సై రవి ప్రకాష్ నాగర్ కర్నూల్ ఎన్నికల అధికారికి సీజ్ చేసిన నగదున పంపించడం జరిగింది అని ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ఎస్సై రవి ప్రకాష్ తెలియజేశారు.

## దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన దేవరకద్ర బాలన్న



**కొత్తకోట, నవంబర్ 10, ప్రభాతవార్త :** అశేష జన సందోహం మధ్య దేవరకద్ర యం.ఎల్.ఎ అభ్యర్థిగా దేవరకద్ర బాలన్న శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం ప్రాంగణంలో పూజలు నిర్వహించిన అనంతరం సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, బిపి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగెం సూర్యారావు, రాష్ట్ర సగర మాజీ అధ్యక్షులు బంగారి నర్సింహ సగర, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి స్రవంతి సగర లతో కలిసి భారీ ర్యాలీగా దేవరకద్ర చేరుకున్నారు. అనంతరం బీజేపీ మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, బిసి సమాజ్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, అడ్డకల్ మండల బీజేపీ ఉపాధ్యక్షులు బుచ్చన్న యాదవ్, తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం కార్యదర్శి మహేందర్ సాగర్ ఆధ్వర్యంలో దేవరకద్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారికి

## భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు..



**బిజినేపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల నుంచి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి నామనేషన్ దాఖలు కార్యక్రమానికి బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ ఎన్నికల్లో తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి గెలుపు హ్యాట్రిక్ కావడం ఖాయమని మండల నాయకులు అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో టిఆర్ఎస్‌ను మించిన పార్టీ లేదని అన్నారు. గిరిజన తండాల నుంచి ప్రత్యేకంగా యువత వాహనాలపై నృత్యాలు చేస్తూ ర్యాలీగా మండల కేంద్రానికి తరలివచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంగనమోని కురుమయ్య, ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ బాలరాజుగౌడ్, ఎంపిటిసిల సంఘం ఛైర్మన్ మంగి విజయ్, రైతుబంధు ఛైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగా వైభవంగా సాగిన నామినేషన్ ర్యాలీ...

**- నామినేషన్‌కు వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు**

**- జనసంద్రమైన కల్వకుర్తి...**

**- నామినేషన్ ర్యాలీలో అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, సీడబ్ల్యూసీ ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఠాకూర్ బాలాజీసింగ్, సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటున్న కసిరెడ్డి నారాయణరెడ్డి



నామినేషన్ ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న కసిరెడ్డి



నామినేషన్ ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు




నామినేషన్ పత్రాలను సమర్పిస్తున్న కసిరెడ్డి సతీమణి మాధవిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు

**కల్వకుర్తి, నవంబర్ 10 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శుక్రవారం నిర్వహించిన కసిరెడ్డి నారాయణరెడ్డి నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తండాల నుంచి వేలాది మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి కల్వకుర్తి పట్టణంలోని పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఉదయం నుంచే కల్వకుర్తికి వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున కల్వకుర్తి పట్టణానికి చేరుకోవడంతో ఎక్కడ చూసిన జన ప్రవాహమే కనిపించింది. ఇప్పటి వరకు కల్వకుర్తి నియోజకవర్గ చరిత్రలో ఎన్నడు లేని విధంగా నామినేషన్ ర్యాలీ సాగిందంటూ చర్చించుకోవడం కనిపించింది. నామినేషన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, పీఎసీఎస్ ఛైర్మన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున భారీగా జన సమీకరణ చేయడంతో కల్వకుర్తి పట్టణం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో నిండిపోయింది. ఉదయం మైసిగండిలోని మైసమ్మ దేవాలయం కసిరెడ్డి నారాయణరెడ్డి కుటుంబ సమేతంగా, పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమనగల్లు నుంచి ప్రారంభమైన ర్యాలీ కల్వకుర్తి వరకు వేలాది ద్విచక్ర వాహనాలు, వందలాది కార్లలో కోలాహాలంగా ర్యాలీ కొనసాగింది. కార్యకర్తలు మేళతాళాలు, బ్యాండ్ మేళాలతో నామినేషన్ కార్యక్రమానికి తరలి రావడంతో ఎక్కడ చూసిన కాంగ్రెస్ జెండాలే రేపరేపలాడాయి. కల్వకుర్తిలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి నామినేషన్ ర్యాలీతో కల్వకుర్తిలో కసిరెడ్డి ఖాయమని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్ ర్యాలీలో కసిరెడ్డి నారాయణరెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, మలిదశ ఉద్యమకారులు, జెడ్పీవైస్ ఛైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డిలతో పాటు ముఖ్య నాయకులు ముందు భాగంలో ఉండి ర్యాలీలో పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ, కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీని కొనసాగించారు. రిటర్నింగ్ అధికారి శ్రీనునాయక్‌కు కసిరెడ్డి నారాయణరెడ్డి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

**కల్వకుర్తిలో ఘన విజయం మనదే...**

కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డిలు అన్నారు. నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజానీకాన్ని చూస్తుంటే కాంగ్రెస్ పార్టీని కల్వకుర్తిలో అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలు ఫిక్స్ అయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి రాష్ట్రంలో అగ్రభాగానే నిలుపడమే తమ కర్తవ్యమన్నారు. నామినేషన్ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రజల జీవితాల్లో వెలుగులు..

**రాజాపూర్ జడ్పీటిసి మోహన్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు రాములు నాయక్**

**తండాల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమైందని వెల్లడి**

**జడ్చర్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే భారీ మెజార్టీతో గెలవబోతున్నారని వ్యాఖ్యలు**



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు రాములు నాయక్

**బాలానగర్, నవంబరు 10 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ముందు చూపుతో బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజల ముందుకు తెచ్చారని తద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నిండడం ఖాయమని, జడ్చర్ల నియోజకవర్గంలో తండాల అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని రాజాపూర్ జడ్పీటిసి మోహన్‌నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రాములునాయక్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఈ మేరకు వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని, అలాంటి పార్టీని గ్రామీణ ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎస్టీలకు సముచిత స్థానం కల్పించిందని, అలాంటి పార్టీని కాదని వేరే పార్టీకి ఓటు వేయడం అమాయకత్వం అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, ముఖ్యంగా పట్టణాలనుంచి గ్రామాల వరకు సిసిరోడ్లు, అండర్‌డ్రైనేజ్, మిషన్‌భగీరథ, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామన్నారు. మరొక్కసారి ప్రజలందరు ఆదరించి డాక్టర్ లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి కొనసాగుతుందని స్పష్టం చేశా రు. బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి గడపగడపకు అందుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలందరికి మరింత ప్రయోజనం చేకూర్చడం జరుగుతుందన్నారు. ఐదు లక్షలు భీమా, ఆసరా పెన్షన్ 5వేలకు పెంపు, రైతుబంధు సాయం 16 వేలకు, రేషన్ కార్డుదాలందరికి సన్నబియ్యం పంపిణీ లాంటి కార్యక్రమాలు ప్రజాభివృద్ధికి దిక్సూచిగా మారుతాయని రాములు నాయక్ అన్నారు.

# గువ్వల నామినేషన్‌కు మద్దతుగా కదిలిన బిఆర్ఎస్ సైన్యం



బైకు ర్యాలీలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్‌రావు

**ఉప్పునుంతల, నవంబరు 10 ప్రభాతవార్త :** అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, బారాసా ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు శుక్రవారం వేసిన నామినేషన్‌కు మద్దతుగా ఉప్పునుంతల మండల బారాసా మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవింద్రరావు, డిసిసిబి డైరెక్టర్, ఉప్పునుంతల సింగిల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాలునాయక్, సర్పంచ్ గోపిరెడ్డి, రమేష్‌రెడ్డి (శోభన్‌రెడ్డి), ఎంపిటిసిలు సంబు భాస్కర్ ఆధ్వర్యంలో బారాసా శ్రేణులు భారీగా బైకుల ర్యాలీలతో అచ్చంపేటకు తరలివెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతోనే గువ్వల బాలరాజు నామినేషన్ వేయడం జరిగిందని, ఎన్నికలలో మీ ఆశీర్వాదం కావాలని, మీరిచ్చే బలంతోనే అచ్చంపేట నియోజకవర్గంను తెలంగాణలో మొదటి స్థానంలో అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు. తరలివెళ్లిన వారిలో డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాలునాయక్‌తో పాటు అన్ని గ్రామాల బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు వెళ్లారు.

# బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి...

**- ఎమ్మెల్యే సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరిక**



పార్టీలో చేరిన నాయకులతో జైపాల్‌యాదవ్, గోళి శ్రీనివాస్‌రెడ్డి

**వెల్దండ, నవంబర్ 10 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. వెల్దండ మండల కేంద్రానికి చెందిన వై.చంద్రమోహన్‌రెడ్డి, చల్లా మధుసూదన్‌రెడ్డి, జోగయ్యతో పాటు మరికొందరు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వారిని జైపాల్‌యాదవ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం కష్టపడి పనిచేసే వ్యక్తి జైపాల్‌యాదవ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని గోళి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ ఫలాలే కనిపిస్తున్నాయని, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, అలీమ్, దేవేందర్, జంగిలి యాదగిరి, ఆనంద్, నిరంజన్, సర్పంచ్ అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

# హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం...

**-కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలు ప్రజలకెంతో మేలు...**



పెద్దాపూర్‌లో ఇంటింటి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, నవంబర్ 10 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీలు, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలతో పాటు మరెన్నో పథకాలతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే సేవకుడిగా ఉండి మీకు పనిచేస్తానన్నారు. రాబోతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాయకులు పర్వత్‌రెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, జయప్రకాష్, జంగయ్యయాదవ్, తక్కళ్లపల్లి శేఖర్, జూపల్లి వెంకటయ్య, శంకర్‌నాయక్, నెంట రాజు, రామస్వామి, కేశమల్ల కృష్ణ, పోలే రాజు, రాజశేఖర్, శంకర్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన తిరుపతయ్య



**గద్వాల ప్రతినిధి నవంబర్ 10 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్లో రిటర్నింగ్ అధికారికి కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి చిన్న తిరుపతయ్య, నామినేషన్ దాఖలు అందజేశారు.

## బిజెపి పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన బలిగేర వాల్మీకి బోయ శివారెడ్డి



**గద్వాల ప్రతినిధి నవంబర్ 10 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నోబుల్ స్కూల్ నుండి భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి డీకే అరుణమ్మతో కలిసి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వాల్మీకి బోయ బలిగేర శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మకు మద్దతు

**టిజెఎస్ ఇంచార్జీ ఆలూరు ప్రకాష్ గౌడ్**



**గద్వాల ప్రతినిధి నవంబర్ 10 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మకు మద్దతు ప్రకటించిన తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఆలూరు ప్రకాశ్ గౌడ్ మద్దతు ప్రటించారు. వారిని ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి శాలువాతో సన్మానిం చారు.


## ఆర్టీసి బస్సు ఢీకొట్టి తండ్రి కొడుకులకు గాయాలు

**బిజినేపల్లి, నవంబరు 10 ప్రభాతవార్త :** వట్టెం సమీపంలో శుక్రవారం కొండారెడ్డిదాబా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు తీవ్ర గాయాలపాలయ్యారు. రామ్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు బొగ్గు రామస్వామి, బొగ్గు నరసింహ సొంత వాహనంపై నాగర్‌కర్నూల్ బయలుదేరారు. ఎదురుగా వనపర్తి నుండి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసి బస్సు వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామస్వామి, నరసింహులు కుడికాలు విరిగిపోయాయి. తీవ్ర గాయాల పాలైన వీరిని నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేశారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వీరి బంధువు ఎల్లయ్య తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే ఆల రాక

**కొత్తకోట, నవంబర్ 10, ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి నేడు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి వస్తున్నట్లు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం, 7:30, గం కానయపల్లికి 9:30, గం ఇదులబావి తాండా, 11:30, గం, సంకిరెడ్డి పల్లి, మధ్యాహ్నం, 12:30, గం టలకు రాయిని పేట గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**వీపనగండ్ల, నవంబర్ 11, ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని బొల్లారం గ్రామానికి చెందిన వంక రామకృష్ణ (42) తండ్రి ఈదయ్య అనే వ్యక్తి శుక్రవారం తన కూతురుతో ఆడుకుంటూ గుండె పోటుతో కుప్పకూలిపో యారు. వెంటనే బొలెరో ఆటో లో వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలిస్తుండగా మార్గ మధ్యలోనే చనిపోయారు. ఇతనికి భార్య రాధా. ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## బాలస్వామికి ఘన స్వాగతం ..

**కొత్తకోట, నవంబర్ 10, ప్రభాత వార్త :** కొత్తకోట మండలం పాతజంగమయపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బాలస్వామి దంపతులు అమెరికా పర్యటన ముగించుకొని శుక్రవారం స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, టిఆర్ఎస్‌వి జిల్లా నాయకులు శ్రీనుజి, మండల యూత్ నాయకులు జనంపల్లి కిరణ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

**వీపనగండ్ల, నవంబర్ 10, ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని శుక్రవారం వీపనగండ్ల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ఎంపీపీ కమలేశ్వరరావు, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, రైతుబంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ రామన్‌గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన అత్యధిక మెజారిటీతో బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాని తెలియజేశారు. ఇకనుండి పార్టీ సమావేశాలు పార్టీ కార్యాలయంలో నిర్వహించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి, కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాపల సాయిబాబా, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అలంపూర్‌లో చివరి రోజు 16 నామినేషన్లు దాఖలు..

**మొత్తం నామినేషన్లు 47.. అలంపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ..**

**ఇటిక్యాల, నవంబరు 10 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం నుండి శుక్రవారం చివరి రోజు ఆయా పార్టీల నుంచి అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థుల నుండి 16 నామినేషన్లు దాఖలైనట్లు అంతేకాక ఇప్పటివరకు అలంపూర్ నియోజకవర్గం నుండి మొత్తం 47 నామినేషన్లు వచ్చినట్లు అలంపూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున సంపత్‌కుమార్ మరో నామినేషన్, బిజెపి పార్టీ నుండి పి. రాజగోపాల్, షాబాద్ నుండి రాజు స్వతంత్ర అభ్యర్థిగా రాజా రమేష్, స్వతంత్ర అభ్యర్థిగా యుగతులసి పార్టీ నుండి మరో నామినేషన్, విజయుడు నాలుగో నామినేషన్ ప్రపోజర్ రవి ప్రకాష్, బిఆర్ఎస్ నుండి మద్దిలేటి ఆలిండియా సమతా పార్టీ తరఫున స్వతంత్ర అభ్యర్థిగా ఎన్. సంపత్‌కుమార్, ధర్మ సమాజ్ పార్టీ తరఫున లక్ష్మన్న, భారత చైతన్య యోజన పార్టీ తరఫున కలుగొట్ల శేషు, తెలంగాణ రాజ్య సమితి పార్టీ తరఫున ప్రేమలత కురువ పల్లయ్య, భారత చైతన్య యువజన పార్టీ తరఫున మహబూబ్‌నగర్ సునీల్, స్వతంత్ర అభ్యర్థిగా విజయ్‌కుమార్, కంచుపాడు ఆంజనేయులు స్వతంత్ర అభ్యర్థిగా, వేములకు చెందిన గోపాల్ స్వతంత్ర అభ్యర్థిగా విజయ్‌బాబు స్వతంత్ర అభ్యర్థిగా మొత్తం 16 నామినేషన్లు చివరిరోజు శుక్రవారం దాఖలైనట్లు ఆర్ఓ తెలిపారు. దాఖలైన నామినేషన్ల పరిశీలన 13న ఉంటుందని 15వ తేదీన అభ్యర్థులకు వారి నామినేషన్లను విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉందని అలంపూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు.




## పోస్టల్ బ్యాలెట్ కేంద్రం పరిశీలన

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 10 ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు నియమించబడిన ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా శుక్రవారం మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌ను, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. అంతేకాక జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంల తాత్కాలికస్ట్రాంగ్ రూమును పరిశీలించారు. అనంతరం దేవరకద్ర అసెంబ్లీనియోజకవర్గ రిటర్నింగ్ అధికారికార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం జడ్చర్లలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌ను ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు..

**అడ్డాకుల, నవంబరు 10 ప్రభాతవార్త :** అడ్డాకుల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు బాలన్న, జయన్న, అబ్రహాం, శ్రీను, ప్రేమ్, కుమార్, దినేష్, మోష, లక్ష్మణ్ 10 మంది నాయకులు జడ్పీటిసి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జితెందర్‌రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, మండల కోఆప్షన్ ఖాజాగోరి, సీనియర్ మండల యూత్ అధ్యక్షులు బాలరాజ్, నాయకులు దేవేంద ర్‌రెడ్డి, గ్రామ కమిటి అధ్యక్షులు డి. శ్రీనివాస్ యాదవ్, బొడ్డు రమేష్, మనోహర్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, నవంబర్ 10 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని బాల్‌రాంనగర్ కాలనీకి చెందిన అనసూయ క్యాన్సర్‌తో బాధపడుతూ మృతి చెందినది. మృతురాలి కుటుంబాన్ని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబానికి ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు మధు, శ్రీనివాస్‌గౌడ్, యాదయ్యగౌడ్, శివగౌడ్, చిరంజీవి, దిలీప్, శ్రీశైలం, ఖలీం, ఖదీర్, శేఖర్, శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



## జడ్చర్ల నుండి 20 మంది అభ్యర్థులు

**31 సెట్ల నామినేషన్లు దాఖలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 10 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. జడ్చర్ల నియోజకవర్గం నుంచి 20 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 37 సెట్ల దరఖాస్తులను రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు. నామినేషన్లకు సంబంధించి ఈనెల 13న స్క్రూట్నీ, 15న ఉపసంహరణ ఉంటుంది. నామినేషన్ల కోలాహలం పూర్తి కావడంతో ఇక ప్రచారం జోరందుకోనున్నది.

## ఖిల్లాలో ఘనంగా దాశరథి కృష్ణమాచార్య వర్ధంతి వేడుకలు

**ఖిల్లా ఘనాపురం, నవంబర్ 10, ప్రభాతవార్త :** ఖిల్లా ఘనాపురం తెలంగాణ విముక్తి కోసం కృషి చేసిన దాశరథి కృష్ణమాచార్య వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని ప్రమాణికుల ప్రాంగణంలో విశ్వబ్రహ్మణ మండల అధ్యక్షులు కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు విక్రమ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణకు చెందిన కవి, రచయిత, నిజాం ప్రభువును ఎదిరిస్తూ రచనలు చేసిన ధీరుడు నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి ఇప్పటి ఉద్యమానికీ ప్రేరణనందిస్తున్న కవి దాశరథి ని గుర్తు చేశారు. కొన్ని వందల పాటలను రచించి తెలుగు సినీ సాహిత్యానికి ఎనలేని సేవలందించారని ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా విక్రమ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ రాళ్ల కృష్ణయ్య రవీందర్ రెడ్డి రామన్ గౌడ్ దోరటీ మల్లేష్ పి శంకర మన్యం బుర్ర రామకృష్ణ పేద్ద ఆంజనేయులు గౌడ్ బుచ్చిబాబు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అధికార ప్రతినిధితో ఎమ్మెల్సీ చల్లా సమాలోచనలు..

### మంద జగన్నాథం సహకారం కావాలని కోరిన ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి

**ఇటిక్యాల, నవంబరు 10 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకు కాకుండా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి మద్దతుదారులు విజయుడుకు అధిష్టానం టికెట్ కేటాయించింది. ఈ నేపథ్యంలోనే అభ్యర్థి విజయుడు గెలుపు కోసం ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం ఆయన తనయుడు శ్రీనాథ్ సహకారం కావాలని అలాగే గెలుపు కోసం సహకరించాలని శుక్రవారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలోని మంద నివాసంలో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగానే బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం తమ కుటుంబానికి 10 సంవత్సరాలుగా టికెట్ ఇవ్వకుండా అన్యాయానికి గురి చేసిందని ఇస్తామని చెబుతూ ఇవ్వకుండా మోసం చేసిందని పార్టీపై అసంతృప్తి ఉన్నట్లు ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డితో ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం వాపోయినట్లు సమాచారం. పార్టీ అధిష్టానం సంప్రదించి మంద శ్రీనాథ్‌కు రాజకీయ భవిష్యత్తు కల్పించేందుకు పార్టీ అధినేత సీఎం కెసిఆర్ హామీ ఇవ్వాల్సిన అవసరం ఉంది కదా అని ఎమ్మెల్సీ వెంకటరామిరెడ్డితో మంద జగన్నాథం మాట్లాడినట్లు సమాచారం తెలుస్తుంది. ఇదే విధంగా అభ్యర్థి గెలుపు కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఢిల్లీ అధికార ప్రతినిధి మంద జగన్నాథంతో సమాలోచనలు జరిపారు. మంద సహకారం కోరిన కాంగ్రెస్ అభ్యర్థి సంపతకుమార్ అలంపూర్ నియోజకవర్గము నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని తన గెలుపు కోసం మీ సహకారం కావాలని శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో అధికార ప్రతినిధి మాజీ ఎంపి మంద జగన్నాథంను అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ కలిసి సహకారం కోరారు. అలంపూర్ నియోజకవర్గం నుండి సీనియర్ నాయకుడుగా ఉన్న మంద జగన్నాథం కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేయడంతో సీనియర్ నాయకుడు అలంపూర్ నియోజకవర్గంలో మంచి పట్టున్న నాయకుడు కావడంతో తన గెలుపు కోసం సహకారం కావాలని కోరినట్లు అదేవిధంగా నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్న రాజకీయ వ్యవహారాలపై వారు చర్చించారు.



కొండేరు గ్రామంలో మంద జగన్నాథం నివాసంలో ఆయన సహకారం కావాలని సమావేశమైన కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్



ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి మంద జగన్నాథంను కలిసిన ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి

# మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి..!

### వాకిటి శ్రీహరి నామినేషన్‌కు జనసంద్రమైన మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిలో నా ప్రాణాన్నైనా అర్పిస్తా

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 10 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరికి తన మద్దతుగా ఉన్న స్థానిక నాయకులతో కలిసి తన నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ వేయడానికి మక్తల్ రిటర్నింగ్ కార్యాలయాలనికి భారీ ఎత్తున నియోజకవర్గంలోని ఏడు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వెళ్లి నామినేషన్ వేశారు. నామినేషన్‌కు ముందు నల్లజానమ్మ దేవాలయం నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ కార్యకర్తలు, అభిమానుల జనసందోహం మధ్య రెండు గంటలు ర్యాలీ నిర్వహించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అవసరాలు తీర్చడం, భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రకటించిందని తెలిపారు. మహిళలకు 500లకే సిలిండర్, ప్రతినెల మహిళలకు 2500లు వారి బ్యాంకు ఖాతాలో జమచేయడం, మహిళలకు ఉచితంగా ఆర్టీసి బస్సు ప్రయాణం ఇవన్ని కలిపి నెలకు రూ. 5 వేల వరకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ ప్రకటించిందని తెలిపారు. పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వంతో పాటు ఇండ్ల నిర్మాణానికి ఐదులక్షల రూపాయలు ఇస్తామని అన్నారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12వేల ఆర్థిక సాయం, చదువుకునే యువతకు ఐదు లక్షల క్రెడిట్ కార్డు, పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచుతామని అన్నారు. ప్రతి ఇంటికి 200ల యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు అందిస్తామన్నారు. మక్తల్ సంగంబండ రిజర్వాయర్ లెఫ్ట్ కెనాల్‌లో 00ల మీటర్ల బండరాయిని తీస్తే తొమ్మిది గ్రామాలలో త్రాగునీరు, సాగునీరు పుష్కలంగా అందించే ధైర్యం ఉందని కానీ ఈ ఎమ్మెల్యే అవినీతి అక్రమాలు అక్రమ ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్నారని అలాంటి వారు నియంత్రించాల్సిన అవసరం ఈ నియోజకవర్గ ప్రజలపై ఉందని అన్నారు.



నామినేషన్ వేయడానికి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి



ప్రజలకు అభివాదం చేస్తున్న వాకిటి శ్రీహరి

# మీడియా సెంటర్‌ను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు..

### -పేడ్ న్యూస్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి..- అభ్యర్థుల ప్రకటనల వ్యయ వివరాలను వెల్లడించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 10 ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ సమీకృ జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని రూమ్ నెం.1లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్‌తో కలిసి సందర్శించిన కేంద్ర ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు మిధిలేష్ మిశ్రా, సతీష్‌కుమార్, భేరా రామ్‌చౌదరిలు ఈ సందర్భంగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్న ఎంసీఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్ల రికార్డులను, రోజు వారి దినపత్రికల క్లిప్పింగ్స్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికెషన్ అండ్ మానిటరింగ్ సెల్ బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. ఎంసీఎంసీ సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతులు లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థుల ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటివి సకాలంలో గుర్తించాలన్నారు. రోజు వారి ప్రకటనల వ్యయ వివరాలను, ఖర్చులను నోడల్ అధికారులకు అందించాలని ఆదేశించారు. రెండు టీవీలను అదనంగా ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న వార్తలపై ప్రత్యేకంగా నిఘా పెంచాలని సూచించారు. ఎంసీఎంసీ నిర్వహణ మీడియా కేంద్రం నిర్వహిస్తున్న విధుల పట్ల వారు సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం సీ విజల్ ఫిర్యాదుల కేంద్రాన్ని సందర్శించి వివరాలను సేకరించారు. కార్యక్రమంలో ఏపీఆర్ఓ తిరుపతయ్య, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు దినకర్‌రావు, శ్రీధర్, పాషా, లక్ష్మణ్, గురుబ్రహ్మం, శ్రీకర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



కంప్యూటర్‌లో వివరాలను పరిశీలిస్తున్న దృశ్యం

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు..

### తల్లిదండ్రుల ఆశీర్వాదంతో నామినేషన్‌కు తరలిన జిఎంఆర్

**చిన్నచింతకుంట, నవంబరు 10 ప్రభాతవార్త :** మండలంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరందుకున్నాయి. శుక్రవారం మండల పరిధిలోని బండర్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు, మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి. మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ డోకూర్ రాము, ఉస్మానియా యూనివర్సిటీ జె.ఎ.సి నాయకులు జానకిరామ్, విద్యాకమిటి చైర్మన్ నారాయణ, పోలెమోని నర్సిములు, సీనియర్ నాయకులు ఎడి అస్లాం, వాకిటి రాము, డోకూర్ కుర్మన్న, టి. రామకృష్ణ, కోట్ల వెంకటేష్, కోట్ల పెద్ద కుర్మన్న, తిత్తుల గోవిందు, ఉశేనప్ప, టి. గోపాల్, సీనియర్ మండల పార్టీ నాయకులు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు నచ్చి పార్టీలో చేరినట్లు నేతలు తెలిపారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుని నామినేషన్ వేసేందుకు భారీగా కార్యకర్తల బైక్ ర్యాలీతో దేవరద్రకు బయలుదేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగిలన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తుల వెంకటేష్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

# పంటలు ఎండుతున్న పట్టించుకోని యంత్రాంగం..

### ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారుల తప్పిదం ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటి డిమాండ్ పెట్టకపోవడం ప్రభుత్వ అసమర్థత సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

**చిన్నంబావి, నవంబరు 10 ప్రభాతవార్త :** జూరాల చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందక ఖరీఫ్‌లో వేల ఎకరాల పంటలు ఎండుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని రాష్ట్రంలో ప్రభుత్వ యంత్రాంగం ఎగువ ప్రాజెక్టు నుంచి నీటి డిమాండ్‌ను కోరాల్సి ఉండగా మొద్దు నిద్ర పోవడంతో రైతుల పంటలు ఎండుతున్నాయని ఇది ముమ్మాటికి ప్రభుత్వం అసమర్థత అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దమారుర్, చిన్నమారుర్, వెల్టూరు, కొప్పునూరు, అయ్యవారిపల్లి, కాలూర్ తదితర గ్రామాలలో సిపిఎం బృందం పర్యటించి పంటలు ఎండిన రైతుల పొలాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న, మిరప, ఉల్లి, వేరుశనగ, మినుము పంటలకు వర్షాభావంతో జూరాల ప్రాజెక్టు నుండి అయినా సాగునీరు అందుతుందన్న ఆశతో పంటల సాగు చేయడంతో వర్షాకాలంలోనే సాగునీరు అందకపోవడంతో సుమారు మండల పరిధిలోని 10 వేల ఎకరాల పంటలు ఎండిపోయాయని అన్నారు. జూరాల చివరి ఆయకట్టు రైతుల పంటలను యుద్ధ ప్రాతిపదిక మీద ప్రభుత్వము నీటిపారుదల శాఖ వారు సాగునీరు అందించకపోవడం మూలంగానే రైతులు, కౌలురైతులు వేసిన పంటలు పూర్తిగా ఎండిపోవడం జరిగిందన్నారు. జూరాల ప్రాజెక్టులో సాగునీరు తక్కువగా ఉండడంతో ఎగువ ప్రాజెక్టుల నుండి కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సాగునీరును తెలంగాణ ప్రభుత్వం అడగకపోవడంతో చివరి ఆయకట్టు రైతుల పంటలు దెబ్బతిన్నాయి అన్నారు. కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. ఇరిగేషన్ డిపార్టుమెంట్ వాళ్లదే అని తక్షణమే పంటలు దెబ్బతిని పూర్తిగా ఎండిపోయిన రైతాంగానికి ఎకరాకు 50 వేల రూపాయల నుంచి 75 వేల రూపాయలు చెల్లించాలని, మిగతా పంటలకు ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించి రైతుల పంటలను కాపాడాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని ఎడల రైతులతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెబ్బేరు ఎస్ఈ కార్యాలయం ముందు నిరవధికంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి ఇరిగేషన్ డిపార్టుమెంట్ అధికారులకు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. ఆంజనేయులు, చిన్నంబావి సిపిఎం మండల కార్యదర్శి కె. రాజేందర్‌గౌడ్, మండల కమిటి సభ్యులు జి. వెంకటస్వామి, దర్గాస్వామి, కురుమూర్తి, కుమార్, మహేష్, ఒగులయ్య, రైతులు కృష్ణయ్య, నందు, వెంకటయ్య పాల్గొన్నారు.

## జడ్చర్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నామినేషన్ దాఖలు చేసిన అనిరుధ్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 10 ప్రభాతవార్త :** జడ్చర్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, అనిరుధ్‌రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తీన్మార్ మల్లన్న ఓటర్లను అభ్యర్థించారు. జడ్చర్ల కేంద్రంలో కాంగ్రెస్‌అభ్యర్థి అనిరుధ్‌రెడ్డిగా నామినేషన్‌ను పురస్కరించుకుని నియోజకవర్గంలోని వివిధగ్రామాల నుంచి అశేషంగా ప్రజలు తరలివచ్చి ఆశీర్వదించారు. ముఖ్య అతిథులుగా ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తీన్మార్ మల్లన్న హాజరయ్యారు.



## నామినేషన్లు దాఖలు చేసిన వివిధ పార్టీల అభ్యర్థులు

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 10 ప్రభాతవార్త :** మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల సందర్భంగ వివిధ పార్టీల నుండి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయాంక్ మిత్తల్ తెలిపారు. భారత రాష్ట్ర పార్టీ తరఫున చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మూడుసెట్ల నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి వాకిటి శ్రీహరి తరఫున రామారావు ఒక్క సెట్ నామినేషన్ దాఖలు చేయగా, బీఎస్పీ పార్టీ నుంచి జగన్నాథరెడ్డి ఒక సెట్ నామినేషన్ వేశారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున గవినోళ్ల వెంకట్రాంరెడ్డి ఒకసెట్ నామినేషన్ దాఖలు చేశారు. వాటిని పరిశీలించి స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు.




## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు..

**మక్తల్, నవంబరు10 ప్రభాతవార్త:** మక్తల్ బాలకృష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో కావలి శ్రీహరి సైన్యం కాంగ్రెస్ పార్టీలో చేరింది. బిజెపి పార్టీ నుండి, బిఆర్ఎస్ పార్టీ నుండి 1500ల మంది కాంగ్రెస్ కండువా కప్పుకోవడం జరిగింది. బిజెపి పార్టీ నుండి రాములు మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ పార్టీ నుండి వల్లంపల్లి నర్సింలు మాజీ ఎంపిటిసిలు రాధా దత్తురాం మాజీ ఎంపిటిసి, తిరుపతి, నర్సింలు, కిష్టప్ప, సాయిలు, మేస్త్రీ, కావలి ఆంజనేయులు, మామిళ్ల బుగ్గప్ప, ప్రవీణ్, గురురాజ్, సాయి కాంగ్రెస్ గూటికి చేరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి. బాలకృష్ణారెడ్డి, కోళ్ల వెంకటేష్, లక్ష్మారెడ్డి, జి. గోపాల్‌రెడ్డి, రవికుమార్ యాదవ్, చంద్రకాంత్‌గౌడ్, బి. నర్సింలు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా 3 నియోజకవర్గాల్లో 115 నామినేషన్లు

**-నాగర్‌కర్నూల్‌లో 47, కొల్లాపూర్‌లో 33, అచ్చంపేటలో 35**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో మొత్తం 3 నియోజకవర్గాల్లో 115 నామినేషన్ సెట్లు దాఖలయ్యాయని జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో చివరి రోజు శుక్రవారం 46 నామినేషన్లు దాఖలు అయినట్లు ఆయన తెలిపారు. చివరి రోజు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 22 నామినేషన్ సెట్లు, అచ్చంపేటలో 14 నామినేషన్లు, కొల్లాపూర్‌లో 10 నామినేషన్ సెట్లు దాఖలయ్యాయన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో నేటి వరకు మొత్తం 47 నామినేషన్లు దాఖలయ్యాయని, కొల్లాపూర్ నియోజకవర్గంలో 33 నామినేషన్లు దాఖలయ్యాయని, అచ్చంపేట నియోజకవర్గంలో 35 నామినేషన్లు దాఖలు అయినట్లు జిల్లా వ్యాప్తంగా మొత్తం 115 నామినేషన్ సెట్లు దాఖలయ్యాయన్నారు.

**కల్వకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 52 సెట్లు...**

కల్వకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్‌లో మొత్తం ఈ రోజు వరకు 52 సెట్లు కల్వకుర్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనునాయక్‌కు అందించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం చివరి రోజే 31 నామినేషన్ సెట్లు దాఖలయ్యాయన్నారు.



మనూరు నుంచి ఖేడ్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు

## నామినేషన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ అభిమానులు

**మనూరు,నవంబర్ 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టరు పి.సంజీవరెడ్డి నామినేషన్ వేసిన సందర్భంగా శుక్రవారం మనరు మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో ఖేడ్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టరు పి.సంజీవరెడ్డి భారీమెజార్టీతో విజయం సాధిస్తారని వారు దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేరి రాజు, బ్రాహ్మానందరెడ్డి, డిగంబంర్‌రెడ్డి సుభాష్‌రావు పాటిల్, రాఘవచారి జ్యోషి, సిద్దారెడ్డి, బిరాదరర్ దత్తు, ఉమాకాంత్, ఉషప్ప, అశోక్, సత్యనారాయణ, రాజు, మారుతి, జయరాజ్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు



కోర్పోల్‌లో కాంగ్రెస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సుదన్నయ్య

**చౌటకూరు, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోర్పోల్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చందాపురం సుధన్నయ్య తన 30 మంది అనుచరులతో కాంగ్రెస్ అభ్యర్థి, సిడబ్లూసి శాశ్వత సభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సంఘ అధ్యక్షులు, బాధ్యులకు దామోదర్ రాజనర్సింహా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దానంపల్లి సుధాకర్, గ్రామ కమిటి అధ్యక్షులు సార సంజయ్, చందాపురం దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## కోహీర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**బిఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు**



కోహీర్ మండలం దిగ్వాల ఎన్నికల ప్రచారంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

**జహీరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** కోహీర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురువారం రాత్రికి మాణిక్‌రావు టిఎస్‌ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మండల ఎన్నికల ఇంచార్జి రామకృష్ణరెడ్డిలతో కలిసి నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రచారం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సిఎం కేసిఆర్‌కు మరో మారు అవకాశం కల్పించాలని మాణిక్‌రావు వినతి చేశారు. బిఆర్ ఎస్ అధికారం చేపట్టగానే అమలు చేసే పథకాలపై ప్రజలకు వివరించారు.

## చివరి రోజు జోరుగా నామినేషన్ దాఖలు

**మొత్తం 30 మంది 48 నామినేషన్‌లు**

**జహీరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** జహీరాబాద్ శాసన సభ స్థానానికి నామినేషన్ దాఖలుకు ఆఖరి రోజైన శుక్రవారం భారీగా నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి కథనం ప్రకారం... కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ మంత్రి డాక్టర్ ఎ చంద్రశేఖర్, భారతీయ జనతా పార్టీ నుంచి రామచందర్ రాజనర్సింహా, బిఆర్ ఎస్ తరఫున ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బిఎస్‌పి తరఫున జంగం గోపి, స్వతంత్ర అభ్యర్థులుగా బి సిద్దార్థ సిద్దు రావణ్, శివశంకర్, ప్రవీణ్‌కుమార్, ఈస్ రమేష్ ఉల్లాస్‌లు నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఉన్నారు. 12 మంది అభ్యర్థులు 20 సెట్లు నామినేషన్ దాఖలు చేసినట్లు వెంకారెడ్డి తెలిపారు. నామినేషన్ పర్వం ప్రారంభం అయిన నాటి నుంచి ఆఖరి రోజైన శుక్రవారం వరకు 30 అభ్యర్థులు 48 సెట్ల నామినేషన్‌లు వచ్చినట్లు రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి పేర్కొన్నారు. శనివారం నామినేషన్‌లకు స్క్రుటీ్న నిర్వహిస్తామని వెంకారెడ్డి పేర్కొన్నారు.

## ఎన్నికల ఫిర్యాదులు నేరుతా తెలపండి

**ఎన్నికల జనరల్ అబ్జర్వర్ పవన్ కుమార్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 10, ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని సంగారెడ్డి, జహీరాబాద్ శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ పవన్‌కుమార్ సూచించారు. ఆయా శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఉంటే ప్రజలు, ప్రజాప్రతినిధులు 8712192115కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చున్నారు. ప్రతి నిత్యం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల మధ్య ఓడిఎఫ్‌లోని యమునా అతిథి గృహంలో తనను నేరుగా కలిసి సైతం ఫిర్యాదు చేయవచ్చున్నారు.

## కేతకి ఆలయంలో కేశఖండనాల సందడి

**ఝరాసంగం, నవంబరు 10, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా భక్తులచే నిత్యపూజలందుకుంటున్న మండల కేంద్రంలోని శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయం శుక్రవారం భక్తుల సందడితో అలరారింది. చిన్నారులకు ఆలయ ఆవరణలో కేశఖండనాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణతో పాటు కర్నాటక, మహారాష్ట్రాల నుంచి భక్తులు తమ కుటుంబ, బంధువులు, సన్నిహితులతో ఆలయానికి చేరుకుని జంగములు వేద మంత్రాలు వల్లిస్తుండగా చిన్నారుల కేశఖండన మహోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పుణ్యస్నానాలు అచరించి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



కేతకి ఆలయంలో కేశఖండనాల సందడి దృశ్యం

# ఖేడ్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం: మాజీ ఎంపీ

**నారాయణఖేడ్, మనూరు, నవంబర్ 10 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ ఈనెల 30వ తేదిన జరిగే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్‌కుమార్ శెట్కార్, టీపీసీసీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నారాయణఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డిలు అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్‌లో పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ ఆవరణలో వివిధ గ్రా మాల నుంచి నామినేషన్‌కు వచ్చిన కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. అదే విధంగా ఖేడ్‌లో కూడా కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి కట్టుగా కృషి చేసి కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఇదే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేస్తే పార్లమెంట్‌తో పాటు అన్ని ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతుందని వారు దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్తిగా సంజీవరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం నామినేషన్‌కు సాయిబాబా ఫంక్షన్ హాల్ నుంచి రాజీవ్‌చౌక్ మీదుగా ర్యాలీతో వచ్చి భజ భజాంత్రీలతో నృత్యాలు చేస్తూ నామినేషన్ బయలు దేరారు. నామినేషన్ వేయడానికి వివిధ గ్రామాల నుంచి క్రాంగెస్ శ్రేణులు తరలిరావడంతో ఖేడ్ పట్టణం జనసంద్రంగా మారింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్‌శెట్కార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌శెట్కార్, సాగర్ శెట్కార్, కె.భోజిరెడ్డి, దారం శంకర్‌సేట్, తాహేర్‌అలీ, రాఘవచారి, సుభాస్‌రావు పాటిల్, మాణిక్‌రావు, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిఆర్‌ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్

## మండలంలో బిఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

**కొండాపూర్, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తొగరపల్లి, అలియబాద్, గారకుర్తి, గిర్మపూర్ గ్రామాల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ శక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్‌ఎస్ మూడవ మారు అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై, బిఆర్‌ఎస్ ప్రకటించిన మెనిఫోస్టోపై చింత ప్రభాకర్ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిసిసిబి ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం, పార్టీ మండల అధ్యక్షులుఎం విఠల్, డాక్టర్ శ్రీహరి, నరసింహారెడ్డి, జడ్పీటిసి పద్మావతి పాండురంగం, జగదీష్, ఎంటిపిసి రాందాస్, సొసైటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు బ్యాంక్ రుణాలపై అవగాహన



మహిళా సంఘం సభ్యులకు బ్యాంక్ రుణాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**నాగల్‌గిద్ద, నవంబరు 10, ప్రభాతవార్త:** మండలంలోని ముక్తాపూర్‌లో బ్యాంక్ రుణాలపై మహిళా సంఘం సభ్యులకు ఇందిరా క్రాంతి పథకం ఎపిఎం అనంతయ్య శుక్రవారం అవగాహన కల్పించారు. సభ్యులు బ్యాంక్ నియమనిబంధనలు విధిగా పాటిస్తూ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే కలిగే ప్రయోజనాలపై వివరించారు. బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని అనంతయ్య వివరించారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు మండల విద్యార్థులు



రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పీఈటీ మధు

**పాపన్నపేట, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సురేందర్‌గౌడ్, పిఈటీ మధులు తెలిపారు. ఇటీవల మెదక్ పట్టణంలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్జీఎఫ్ చెస్ చాంపియన్ షిప్ పోటీల్లో మండలంలోని కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు (దీపిక-అండర్ 17), అంజయ్‌కుమార్ (అండర్ 14)లు ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపిపి సుధీర్‌రావు

**-కండువా కప్పి స్వాగతించి కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌రావు**

**పాపన్నపేట, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల మాజీ ఎంపిపి అధ్యక్షులు సుధీర్‌రావు దేశ్‌పాండే, డాక్యా తండా సర్పంచ్ హీరాలాల్, చీకోడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు గురువారం రాత్రికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. కాంగ్రెస్‌లో చేరిన సుధీర్‌రావు దేశ్‌పాండే స్వర్గీయ మాజీ మంత్రి కారణం రామ్‌చందర్‌రావుకు బావమర్ధి.



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మాజీ ఎంపిపి సుధీర్‌రావు



విలేఖరులతో మాట్లాడుతున్న ముస్లిం సంఘం సేవకులు సయ్యద్ సలీం

## బిఆర్‌ఎస్ బిజెపికి తొత్తులుగా ఎంఐఎం

**విలేఖరులతో ముస్లిం సంఘం సేవకులు సయ్యద్ సలీం**

**జహీరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త** మజిలీస్ ఇత్యమహదుల్ ముస్లిం ఎంఐఎం పార్టీ అధినేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది, తెలంగాణ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావులకు తొత్తుగా వ్యవహరిస్తూ రాష్ట్రంలో యావత్ ముస్లింల ఆత్మభిమానాన్ని తాకట్టు పెడుతున్నారని ముస్లిం సంఘం సేవకులు సయ్యద్ సలీం ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ నివాసరంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సయనయద్ సలీం ముస్లిం నాయకులతో కలిసి మాట్లాడుతూ ముస్లింల ప్రతినిధిగా చెప్పుకునే ఎంఐఎం పార్టీ తన స్వార్థ రాజకీయలు, తమ ఆస్తులను కాపాడుకునేందుకు ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి తో మిలాకత్ అయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ముస్లింలకు మాయ మాటలు చెబుతూ మోసం, ద్రోహనం చేస్తూ పరోక్షంగా బిజెపికి సహకరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. ఏ మాత్రం ప్రయోజనం లేని, అవకాశం లేని రాష్ట్రాలలో పోటీ చేసూనత కాంగ్రెస్ ఓటమికి సహకరిస్తూ బిజెపి గెలిచేలా చొరవ తీసుకుం టున్నారని ఎంఐఎం నాయకుడి తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న మాజీ క్రికెట్ మహమ్మద్ అజరుద్దీన్‌పై ఎంఐఎం పోటీకి దింపడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఎంఐఎం ఆగడాలను, కుట్రలను భారతదేశంలోని ముస్లిం సమాజం తిప్పికొట్టి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ముస్లింలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బిజెపి అభ్యర్థి




నామినేషన్ దాఖలు చేస్తున్న బిజెపి అభ్యర్థి రామచందర్ రాజనర్సింహా

**జహీరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** జహీరాబాద్ శాసన సభ స్థానానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రామచందర్ రాజనర్సింహా శుక్రవారం నామినేషన్‌ను దాఖలు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బారీ ర్యాలీగా చేరుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డికి నామినేషన్ పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రతాప్‌రాణే, డిసిసిబి మాజీ అధ్యక్షులు యం జైపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి ప్రచారం



పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

**జహీరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** పట్టణంలోని 6, 7 14 వార్డులలో శుక్రవారం బిఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ బిఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఎన్నికల ఇంచార్జి దేవి ప్రసాద్, నాయకులు అల్లాడి నర్సింలు, నామ రవికిరణ్, అంజి చందు, మంజుల, మాజీ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం : నవీన్ మిట్టల్



క్రీడ పోటీలను ప్రారంభిస్తున్న నవీన్ మిట్టల్, కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని తిరిగి గెలుపు కోసం కృషి చేయాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం 67వ స్కూల్ గేమ్స్ జూనియర్ కాలేజెస్ ఫెడరేషన్ అండర్-19 రాష్ట్రా స్థాయి వాలీబీల్(బాలుర, బాలికల) టోర్నమెంట్‌ను జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు శారరీక మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడల్లో రాణించాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ మాట్లాడుతూ క్రీడల్లో పోటీ తత్వంతో పాటు క్రీడా స్ఫూర్తిని తప్పని సరిగా అలవర్చుకోవాలన్నారు. జిల్లాలో జిల్లా యువజన క్రీడశాఖ అధ్వర్యంలో గ్రామాల్లో కేలో ఇండియా కేలో కార్యక్రమం ద్వారా మారుమూల గ్రామాల్లో క్రీడాకారులను వెలికి తీయడం జరుగుతుందన్నారు.

అనంతరం సిద్ధిపేట,నిజామాబాద్ జట్ల మధ్య వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాలను ప్రారంభించారు. ఇంటర్ మొదటి,రెండో సంవత్సరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిఐఈఓ సూర్యప్రకాష్,జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి నాగేందర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి, శారద తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

## కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్.. జనసాంద్రమైన రోడ్లు

**జహీరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్‌రావు శాసన సభ స్థానానికి నామినేషన్ వేసే సందర్భంగా పట్టణంలోని రోడ్లు జనసాంద్రమైనాయి. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పట్టణానికి చేరుకోవడంతో రోడ్లన్నీ సందడిగా మారాయి. పట్టణంలోని ఈద్గా నుంచి కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా జాతీయ రహదారి గుండా దప్పు చప్పుళ్లతో టపాసులు కాలుస్తూ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డికి నామినేషన్ పత్రాలను అందచేశారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం తధ్యమన్నారు. కార్యక్రమంలో కర్ణాకట ఎమ్మెల్యే శివన్న, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు మునియప్పన్, జహీరాబాద్ ఎంపిపి ఎన్ గిరిధర్‌రెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, హనుమంత్‌రావు పాటిల్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మక్సూద్, కండెం నర్సింలు, నాయకులు ఎంజి రాములు యాదవ్, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటు పునాది లాంటిది : ఎంపిడీవో



ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

**అల్లాదుర్గం, నవంబరు 10, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యానికి ఓటు పునాది లాంటిదని ఎంపిడిఓ శంకర్ అన్నారు. మండలంలోని పెద్దాపూర్, అల్లాదుర్గం గ్రామ పంచాయితీల పరిధిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాజాత బృంధంచే ఓటరు అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకారులు తమ ఆట పాటలతో ఓటు విలువపై అవగాహన కల్పించారు. ఈ సంరద్భంగా ఎంపిడిఓ శంకర్ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును విధిగా వినియోగించుకోవాలని సూచించారు. 100 శాతం ఓటించుకు ప్రతి ఓటరు సహకరించాల్సి న అవసరం ఉంటుందన్నారు. ఓటును అమ్ముకోవద్దని సూచించారు. కార్యక్రమంలో కళాజాత బృంధం బాధ్యులు శేఖర్‌గౌడ్, శశిప్రియ, వినేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి, ఎపిఎం ఎం నాగరాజు, ఎంపిఓ షేక్ సయ్యద్, పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, అంగన్‌వాడి కార్యకర్తలుర సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో బిఆర్‌ఎస్ భారీ ర్యాలీ




బిఆర్‌ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ నామినేషన్‌ను దాఖలు చేస్తున్న ఆయన సోదరుడు రాహుల్ కిరణ్

**జోగిపేట, నవంబర్ 10, ప్రభాతవార్త:** అందోలు అసెంబ్లీ స్థానానికి శుక్రవారంనాడు బిఆర్‌ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్ తరపున సోదరుడు రాహుల్ కిరన్ రిటర్నింగ్ అధికారి పాండుకు నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా పోతులబోగుడలోని స్వగృహంలో తల్లీ, సతీమణిల ఆశీర్వాదం తీసుకుని అక్కడ సర్వమత ప్రార్థనలు చేసి జోగిపేటకు వచ్చారు. ఇక్కడి సమీపంలోని శ్రీ చాముండేశ్వరీ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం నామినేషన్ సందర్భంగా జోగిపేటలో నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల నుంచి భారీగా జనాలు తరలివచ్చారు. కాగా జోగిపేటలోని పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీలో బిఆర్‌ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికరన్ పాల్గొన్నారు. ఆయన ర్యాలీలో పాల్గొనగా అతని తరపున సోదరుడు చంటి రాహుల్‌కిరన్, రేణుకా ఎల్లమ్మ ఎత్తిపోతల పథకం ఛైర్మెన్ లింగాగౌడ్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డిలు నామినేషన్ దాఖలు చేశారు.

## అందోలు అసెంబ్లీకి మొత్తం 38 నామినేషన్లు

**రిటర్నింగ్ అధికారి పాండు**

**జోగిపేట, నవంబర్ 10, ప్రభాతవార్త:** నామినేషన్‌ల ప్రక్రియకు శుక్రవా రంనాడు చివరిరోజు కావటంతో పదకొండు నామినేషన్లు దాఖలయ్యాయి. గౌని క్రిష్ణ స్వతంత్ర అభ్యర్థిగా, నడిమింటి క్రిష్ణ స్వతంత్ర అభ్యర్థిగా, బిఎస్పీ పార్టీ తరపున ముప్పారం ప్రకాశ్, సిలారపు త్రిష స్వతంత్ర అభ్యర్థిగా, బి.శివకుమార్ స్వతంత్ర అభ్యర్థిగా, చంటి క్రాంతికిరన్ బిఆర్‌ఎస్ అభ్యర్థిగా, ఎన్.క్రాంతికుమార్ స్వతంత్ర అభ్యర్థిగా, పి.క్రాంతికుమార్ స్వతంత్ర అభ్యర్థిగా, చంటి అనిల్‌కుమార్ డెమోక్రాటిక్ రీఫార్మ్ పార్టీ, బేగరి అశోక్ యుగ తులసి పార్టీ నుంచి, పడిగె ఈశ్వరయ్య స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేశారు. కాగా, అందోలు అసెంబ్లీ స్థానానికి సింగిల్‌సెట్లు అంతకన్నా ఎక్కువ వేసిన వాటన్ని కలిపి మొత్తం 38 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి పాండు తెలిపారు.

## బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం



చిన్నమాసాన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు

**రాయపోల్,నవంబర్11 ప్రభాతవార్త :** రాయపోల్ మండల పరిధిలోని చిన్నమాసాన్‌పల్లి గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావుకు మద్దతుగా మండల బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావును మరో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వెంకట్‌గౌడ్,ఉప సర్పంచ్ మాజి సర్పంచ్ బాపురెడ్డి, ముత్యం రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, క్రిష్ణాగౌడ్, హరిక్రిష్ణాగౌడ్, నర్సింలు, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన బిజినెస్ ప్రీమియం

దేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సెప్టెంబర్ 30,20,22తో ముగిసిన కాలానికి రూ.13, 088 కోట్లతో పోలిస్తే 2023 సెప్టెంబర్ 30న ముగిసిన కాలానికి రూ. 16,262 కోట్లు నూతన బిజినెస్ ప్రీమియంను నమోదు చేసింది. సెప్టెబర్ 30, 2022తో ముగిసిన ఇదే కాలంతో పోలిస్తే సింగిల్ ప్రీమియం 28 శాతం పెరిగింది.